భారత రాష్ట్ర సమితి
BHARAT RASHTRA SAMITHI
Office : Telangana Bhavan, Road No : 10, Banjara Hills, Hyderabad 500 034.

TELANGANA STATE COMMISSION FOR SCs & STs
Date: 7/9/2024
BASHEERBAGH, HYDERABAD

తేదీ : 07-09-202

గౌరవనీయులైన
ఛైర్మన్ గారికి,
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్,
హైదరాబాద్.

**విషయం: అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులపై పోలీసుల దౌర్జన్యం, దాడి, దూషణలు - రాజ్యాంగబద్ధ హక్కుల ఉల్లంఘనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.**

గౌరవనీయులైన ఛైర్మన్ గారికి,

మేము భారత రాష్ట్ర సమితికి చెందిన ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులుగా ఈ లేఖను తీవ్ర ఆవేదనతో, ఆందోళనతో మీ దృష్టికి తీసుకువస్తున్నాము.

ఈరోజు రాజ్యాంగం కల్పించిన హక్కు మేరకు తెలంగాణ శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న మా శాసనసభ్యులను అసెంబ్లీ ప్రాంగణం వెలుపల, గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. శాసనసభ్యుల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాల్సిన పోలీసు అధికారులు అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, దుర్భాషలాడుతూ శారీరకంగా దాడికి పాల్పడ్డారు.

పోలీసులు వ్యవహరించిన తీరు కేవలం ఒక వ్యక్తి లేదా కొంతమంది శాసనసభ్యులపై జరిగిన దాడిగా మేము భావించడం లేదు. ఎస్సీ, ఎస్టీ సామాజిక

BHARAT RASHTRA SAMITHI
TELANGANA BHAVAN HYDERABAD TELANGANA STATE

వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులపై, వారి గౌరవంపై, వారి రాజ్యాంగబద్ధ హక్కులపై జరిగిన తీవ్ర దాడిగా పరిగణిస్తున్నాము.

ఈ ఘటనలో పలువురు శాసనసభ్యులకు శారీరక గాయాలు కాగా, వారికి వైద్య చికిత్స కూడా తీసుకోవాల్సి వచ్చింది. ప్రజలచే ఎన్నుకోబడిన శాసనసభ్యులపై, అదీ ప్రభుత్వ అధికారులే ఇంతటి దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత తీవ్రమైన విషయం.

ముఖ్యంగా ఆదివాసీ మహిళా శాసనసభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి గారి పట్ల కూడా పోలీసులు అనుచితంగా, అవమానకరంగా ప్రవర్తించడం తీవ్రంగా ఖండించాల్సిన అంశం. మహిళా ప్రజాప్రతినిధి అనే కనీస గౌరవాన్ని కూడా పక్కనపెట్టి ఆమెతో వ్యవహరించిన తీరు ఆందోళన కలిగిస్తోంది.

అదేవిధంగా శాసనసభ్యులు శ్రీ అనిల్ జాదవ్, శ్రీ మాణిక్రావ్, శ్రీ విజయుడు తదితర ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులపై పోలీసులు శారీరకంగా దాడికి పాల్పడిన ఘటన తీవ్రంగా ఖండించదగినది.

ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసేందుకు ధరించిన టీ-షర్ట్ లను విప్పితేనే అసెంబ్లీలోకి అనుమతిస్తామని చెప్పడం ద్వారా పోలీసులు మరింత అవమానకరమైన రీతిలో వ్యవహరించారు. ఇది శాసనసభ్యుల వ్యక్తిగత గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని, ప్రజాప్రతినిధుల హోదాను అవమానపరిచే చర్య.

శారీరక దాడులతో పాటు ఈ ఘటన శాసనసభ్యులకు తీవ్రమైన మానసిక వేదనను కూడా కలిగించింది. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన శాసనసభకు హాజరయ్యే ప్రజాప్రతినిధులను అసెంబ్లీ గేటు వద్దే అడ్డుకుని, దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర అవమానం.

BHARAT RASHTRA SAMITHI
TELANGANA BHAVAN HYDERABAD TELANGANA STATE

**కాబట్టి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను మేము ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము:**

1. ఈరోజు అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ సుమోటోగా విచారణ చేపట్టాలి.

2. ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులపై దాడికి పాల్పడిన, దుర్భాషలాడిన మరియు అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులను గుర్తించి వారిపై చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.

3. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ, వీడియో రికార్డింగులు, పోలీసు బాడీ-క్యామ్ ఫుటేజీ మరియు ఇతర ఆధారాలను భద్రపరచి, స్వతంత్రంగా పరిశీలించాలి.

4. గాయపడిన శాసనసభ్యులకు అందించిన వైద్య పరీక్షలు, చికిత్సకు సంబంధించిన రికార్డులను విచారణలో భాగంగా పరిగణించాలి.

5. మహిళా శాసనసభ్యురాలు శ్రీమతి కోవాల లక్ష్మి గారి పట్ల జరిగిన అనుచిత ప్రవర్తనపై ప్రత్యేకంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

6. ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులపై జరిగిన ఈ దాడి వారి సామాజిక గౌరవం, సమానత్వ హక్కు మరియు రాజ్యాంగబద్ధ హక్కుల ఉల్లంఘనగా పరిగణించి తగిన రక్షణ, న్యాయం కల్పించాలి.

7. భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి. సామాజిక న్యాయాన్ని అణచివేతకు గురౌతున్న అట్టడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడవలసిందిగా తమరిని సవినయంగా కోరుతున్నాము .

**ధన్యవాదములతో...**

కోవ లక్ష్మి (MLA)

VIJAYUDU (MLA)

Anil Jadhav (MLA)

K. MANIKRAO (MLA)

BHARAT RASHTRA SAMITHI
TELANGANA BHAVAN
HYDERABAD
TELANGANA STATE